(... గారు)

... మహోత్సవము

సికింద్రాబాదు(దక్కన్) అక్టోబరు ... విక్రమ సం॥ కార్తిక శు॥విదియతదియలకు సరియగు ౧౯౪౦ నవంబరు ౨-౩ తేదిని, ఆదివారము ... మహబూబు కాలేజియందలి ... గారి హాలులో ... వార్షికోత్సవము జరుపబడును.

మహోపాధ్యాయ సత్య ... గారు అధ్యక్షతవహించెదరు.

కార్యక్రమము

౨-౧౧-౧౯౪౦ శనివారము ... గంటలకు అధ్యక్షుల ప్రారంభోపన్యాసము ౩-౩౦ గం॥నుండి పండితులఉపన్యాసాలు

౩-౧౧-౪౦ ఆదివారముఉదయము ... గంటలకు ... పండితుల ఉపన్యాసాలు, సాయంత్రం ౩-౩౦నుండి పండితులఉపన్యాసాలు, నాటకప్రదర్శనము.

గాంధిజీ అనుమతిలేనిదె సమ్మెలు తగవు

కార్మికులకు మహాత్ముని సందేశము

వర్ధా, అక్టోబరు ...

అఖిలభారత ట్రేడుయూనియను కాంగ్రెసు అధ్యక్షుడు ఎ ఆర్. కాలప్పగారు నేడు సేవా గ్రామము వెళ్ళి కార్మికుల సమస్యలనుగురించి గాంధిమహాత్మునితో మాట్లాడిరి.

కార్మికులలో అన్ని తెగలవారికిని అన్ని హక్కులు సమానముగా వుండవలెను. దేశంలో కార్మికులందరు ఐక్యమత్యముతో పనిచేయుచుండవలెను. నాఅనుమతిలేకుండ కార్మికులెవరుగాని

అలంపూరు వార్తలు

(మా ... ప్రతినిధి)

... ఈ ... తాళపత్రములను తొలగించి సవరణలను మాత్రమే ... ప్రకటింపవలసివచ్చినది.

౧. మా తాలూకాలో రాఘవేంద్రరావు ... అన్యం స్వాములలో మహామేధావి,విద్యావిద్ధ అపరనరస్వ... అని పేరుపొందిన మహాశయులు.

౨. ... వార్డింగుకు ౧౦౦ రూపాయిలు మాత్రమే కచ్చేరిలో వసూలయ్యెను. ౫౦౦ ... "అనాథ" కచ్చేరిలో సేను కూడా యుంటిని.

౩. ... కచ్చేరినాడు ... వలం తగులలేదు.

౪. కచ్చేరిలో ఎవరున్నూ చిత్తుకాగితము పత్యవర్తి ... ఒక కన్నూలు ... గారికి ఇచ్చినా గా,

౫. మా ఊరిలో పాఠ్శాల లేవు, నర్సులు, ... కొటితో ... కచ్చేరినాడు జరుగలేదు.

౬. హిందూఅధికారులు మా ... మా ఎడల ... అనందించితే యేమాయె!

౭. ... కోట అడివికేసు కొట్టలేయబడలేదు ... ఇంకా జరుగుతూ ఉన్నది.

౮. పోలీసుఅమీనువిచారణకు రాయచూరునుండిపుడు ... వచ్చినే కాని ... అప్పుడు అమీనుగారు ... అప్పుడువారు వనపర్తిలోను హైద్రాబాదులోను ఉండిరి.

సత్యాగ్రహం ... సమ్మెలను చేయగూడదు. అని కాలప్పగారిద్వారా మహాత్ముడు కార్మికులకు సందేశముపంపెను.

హిందువుల పండుగలు

(పెండ్యాల వేంకటసుబ్రహ్మణ్య శాస్త్రిగారు)

శ్రీయుత్ సురవరము ప్రతాపరెడ్డి బి.ఏ.బి.ఎల్ గారిచే వ్రాయబడిన హిందువులపండుగలు అను పుస్తకమును నేను చదువుట తటస్థించినది. లోకజ్ఞానముతోపాటు విశేషశాస్త్రజ్ఞానము మిళితమైనగాని యట్టిగ్రంథమును వ్రాయుట తటస్థింపదు శ్రీరెడ్డిగారు "హోళీ, నరకచతుర్దశి, భీష్మైకాదశి" మొదలగుపండుగలను వ్రాయుటలో జూపినప్రతిభ అత్యుత్కృష్టమైనది.

మనపండుగలు కొన్ని వేదకాలమునను నాచరింపబడుచున్నవి. అందు విజయదశమి గూర్చి యీక్రింది యర్థవాదము స్ఫుటముచేయును.

ఒకప్పుడు దేవాసురులు మహారణము గావించిరి. ఆయుద్ధము భాద్రపదబ౹౧ మొదలు అమావాస్యవఱకునయ్యెను, అందుదేవతలు(ఆర్యులు) క్రమముగానోడిరి. ఆయుద్ధమున నన్యాయులు మొదలగువారును మరణించిరి అయాపితరులు మృతినొందిన దినములకే యమిమహాలయము, శస్త్రహతమహాలయము, మొదలగు పేర్లు కలిగినవి తోచును. అమావాస్యనాటికి సంపూర్తిగ నార్యులు పరాజితులై స్వస్వాశ్రమములకు బరువిడిరిట్లో యాపదనుండి విముక్తినొందగలము? అని తమతమ యిష్టదైవముల నారాధించిరి. కొందలు దుర్గను, వేఱు కొందరు సరస్వతిని, మఱికొందఱు రామానుజలను, అద్వైజులు, వేతాళుని, అయుధదేవతలనుపాసింప. నందటికి,విజయదశమినాటికొకవిధమగు వేళముకలిగియున్కమై "ఉత్తరాషాఢా శ్రవణానక్షత్రములకు నడిమిభాగమగు "అభిజిత్తున" రాక్షసులపైబడి వారిని సంపూర్ణముగనోడించి విజయము నొందిరి. యుద్ధపక్షము మహాలయపక్షముగాను, ఆర్యులు తమతమ దేవతలనుపాసించిన దినములు నవరాత్రులు గాను విజయమునొందిన దశమి విజయదశమిగాను ప్రముట వారిచే నేర్పఱుపబడి యుండవచ్చును! ఆర్యపితరులు మృతినొందిన పక్షమునాలు శ్రాద్ధదినములు.

అందు మహాలయపక్షము, ఆర్యులచే యుగాది యుగాంతాధిష్ఠానతి (గజ)పితృశ్రాద్ధదినములలో జేర్పబడి నైమిత్తికకర్మము లైనవి. నవరాత్రములు కామ్యకర్మదివసము లైనవి.

విజయదశమింగూర్చి తైత్తిరీయబ్రాహ్మణమున నిట్లు సూచింపబడెను.

"అభిజిన్నామ నక్షత్రమ్, ఉపరిష్టాదషాఢానాం. అవస్తాచ్ఛ్రోణాయై. దేవాసురాస్సంయత్తా ఆసన్, తేదేవా అసురాన్ పరాభావయన్, తదభిజితో౽ఽభిజిత్వం"

తా॥ అభిజిత్తునక్షత్రము, "పూర్వోత్తరాషాఢానక్షత్రములకు చివ్వరటనగును. అది శ్రవణానక్షత్రమునకేయగును, అందు దేవాసురులు యుద్ధమొనర్చిరి. అపుడు దేవతలు అసురులనోడించి సంపూర్ణముగా నంతటను విజయమునొందిరి గాన దానికి "అభిజిత్" (అభితః. జిత్ అంతటను జయముకలది)అని పేరుకలిగెను.

ప్రాచీనకాలమునుండియు నార్యులీ విజయదశమిపండుగను చేయుచుండిరి. అందు రాజులు విజయయాత్రాసన్నాహము లొనర్చుట, అందుకై "అగ్నిపూజ, గుఱ్ఱములు, ఏనుగులు, మొదలగువానికి గొన్నియర్చనల నొనర్చుట కలుగుచుండెడిది. అందలి కొన్నియంశములను కాళిదాస మహాకవి తన రఘువంశ మహాకావ్యము నాలవసర్గలో సూచించెను "శ్రౌతాగ్ని"నిమథించుటకై జమ్మికొమ్మ యవసరము అరణులలో నడుగుకఱ్ఱ జమ్మికఱ్ఱ, పైకఱ్ఱ రావికఱ్ఱ కావలెను అందు పైజమ్మిని స్త్రీలింగముగాను, రావిని పుంలింగముగాను(శమీలతా,అశ్వత్థః) నార్యులు నుడివిరి. అగ్ని శమీగర్భమున గలదని శ్రుతి యిట్లుచెప్పినది. "శమీగర్భాదగ్నింమన్థతి"అని, రాజులొనర్చు "నీరాజనవిధి" (మా,రఘు.4సర్గ) యంతా మథివాగ్ని కావలెను గాన శమీపూజ యవసరమైనది.

ఇక భారతరామాయణగాథలకీ విజయదశమీప్రసక్తి నామమాత్రమే. అర్జున విజయమునకు విజయదశమీసంబంధ మెంతమాత్రము లేదని శ్రీరెడ్డిగారు సయుక్తికముగా నిదర్శనముగా నింపుగా వ్రాసినయంశములు హృదయంగమములై యున్నవి. రామాయణ యుద్ధమునకును విజయదశమీసంబంధము లేదు. హనుమదాదివానరులు సీతాన్వేషణమునకై శరదాదిలో నానాదిక్కులకు వెళ్లితేగాని, రామరావణయుద్ధముమాత్రము ప మ్మట కొన్నిమాసములకు గాని జరుగనేలేదు. హనుమదాదులు "స్వయంప్రభ" గుహనుండి యీవలకు వచ్చునాటికే కిష్కింధవిడిచి నెల దినాలుదాటినదని "అంగదుని" వాక్యములవల్ల స్పష్టమగును, అనగా కార్తికమాసము వచ్చినట్లు స్పష్టమగుచున్నది,

విజయదశమినాడు జనసామాన్యము శమీదర్శన మొనర్చునపుడు చెప్పుశ్లోకములో "అర్జునస్యధనుర్ధారీ,రామస్యప్రియదర్శనీ" అనుశ్లోకభాగమే రామార్జునగాథలకు సంబంధముండినట్లు తలచుటకు హేతువైనది, అర్జునుడజ్ఞాతవాసము కేగునపుడు తనశస్త్రాస్త్రములను శమిపై నిక్షేపించినట్లు భారతమునగలదు గాని రామునకేశమీసంబంధముకలిగెనో రామాయణమువల్ల తెలియుచుండుటలేదు.ఒకవేళ పరశురాము పెన్నిని వధించుటకై శమి నుపయోగించిన గాథయేపురాణము నైనగలదేమో!ఇంతయును జమ్మిని దర్శించునపుడుచెప్పుశ్లోకము స్వావిత్ర్యమునొందియున్నది. శమీశబ్దము ఈకారాంత స్త్రీలింగము సుబంత క్రియయగు ధను, ర్ధారీశబ్దము పుంవాచకము, ధనుర్ధారిణీ, అనియుండవలదా?

శ్రీరెడ్డిగారి గ్రంథములోని 'నాగపూజా' విషయచర్చ నాకాశ్చర్యమును గొలిపినది, మా ప్రాంతమున (గోదావరిజిల్లా) నాగపూజ కార్తికశుద్ధ చతుర్థినాడె చేతురు. పంచాంగములలో శ్రావణకార్తికశుద్ధ చతుర్థులనాడు నాగచతుర్థి యనియు మార్గశిరశుక్ల పంచమినాడు నాగపంచమనియు వ్రాయుచున్నారు ఈనాగపూజ పర్వబలి పేరుతో వైదిక కాలముననే ప్రవర్తించి నదియు. ఆపస్తంబ,ఆశ్వలాయన, సత్యాషాఢ పారస్కరాది గృహ్యసూత్రకర్తలు సర్పబలికైకొన్ని విధుల నేర్పరచియున్నారు.అందుకైకొన్ని ఋగ్వేదమంత్రములభిహితములైయున్నవి.ఆసర్పబలికి శ్రావణశుద్ధ పూర్ణిమనాడుప్రక్రమణము, మార్గశిరశుద్ధ ౧౫ నాడు ఉత్సర్జనమగును. అదిపెమ్మటినాడు కొన్నివిశిష్టదినములలో దేశకాలభేదము లచే మార్చుకొనియుందురు, గృహ్యసూత్రముల జదువునపుడు శ్రావణమాసమున సర్పబలి ప్రారంభింపబడుట యెట్టిదని సందేహించితినిగాని శ్రీరెడ్డిగారి గ్రంథముజూచుటచే కొన్నిప్రదేశములలో శ్రావణమునగూడ నాగపూజజరుగునని నిస్సందేహమునొందితిని.

ఇట్లే హనుమజ్జయంతి మార్గశిరశుద్ధ త్రయోదశినాడును, ఏరువాకపండుగ ఫాల్గున బ౹౧౫ నాడును గోదావరీమండలవాసులు చేయుటయు,అవి చైత్రశుద్ధ౧౫ ,జ్యేష్ఠశుద్ధదినాలలో నైజాంలోని యాంధ్రులుచేయుటయు కలిగెనని శ్రీరెడ్డిగారి గ్రంథమువలన దెలిసికొంటిని ఉద్వృషభోత్సవమునుగూర్చి'అనడుత్సవము' అను పేరుతో ఆసర్వవేదమునగలదు. దానివిధినికౌషీతకీ శ్రౌతసూత్రమునగలదు. ఆదిపంటలుపండి ధాన్యమునింటి కడకు దెచ్చికొనినపిమ్మట వ్యవసాయము చేయుకర్మముగా నవిచెప్పబడెను. అపరిస్థితి గోదావరీమండలమున, మకరసంక్రమణము వెళ్లిన మఱునాడు, గొల్లలుమఱికొందరు వ్యవసాయులుచేయు పశువులపండుగకు సరిపోవుచున్నవి. ఇది తొలుత కాలకర్మము అంకురారోపణము అను బ్రాహ్మణులకర్మములకు సంబంధించియేయున్నది. లేకుండిన "పారస్కరబోధాయనాది" గృహ్యసూత్రములకది యెక్కదు. వ్యవసాయము బ్రాహ్మణుడుచేయుట మానినపిమ్మట నది అమంత్రకముగా బ్రాహ్మణేతరుల పాలబడెను. దీనిగూర్చి సాహిత్యసాము చరిత్రలో జర్చించియున్నాను.

దీపావళిపండుగ ప్రత్యక్షముగా ఆనందమును అర్థికనష్టమునకు హేతువేయయ్యు,అప్రత్యక్షముగా జీవహింసకు, అర్థికముచేకూరుటకు కారణమగుచున్నది. ఎట్లన ఇంచుమించు కార్తికమాసారంభమునను వరిమొదలగు సస్యములుపండబోవుచుండును. అప్పుడే సస్యకీటములును వర్ధిల్లుచుండును.ఆసస్యకీటకములు సాధారణముగా గ్రామసీమలలోనే మురికిగల చోటులనేపుట్టి క్రమముగా పసిరికను బాకిపెరిగి వరిమొదలగువాని కంకులనుగొట్టివేయును దీపావళిపున్నము పేరితో బెట్టబడినను కోట్లతెరబడి సస్యకీటాంకురములాదీపావళిలోబడి నశించుటచే సస్యములగాపాడి బాధుచేయు నుపద్రవము దొలగించును. అప్పటికే సమీపస్థవృక్షములనాశ్రయించిన సస్యకీటములుపిమ్మట పుణ్యముకై వెలిగించు నాకాశదీపములలోను, కార్తికమాసాంతమునపోలి "స్వర్గమునకేగుట"అను పేరుతోను, పూర్ణిమాదీపావళి పేరితోనునడుదీపాళములలో సస్యకీటములుపడి నశించియు ప్రత్యక్షముగానార్థికమునువృద్ధిపఱచుచున్నది. సస్యకీటకాపాయముజీవహింసకాదా?

ఈయంశమునుగూడ నావ్యవసాయ... వ్రాయబడినది. ఇట్టి విచిత్ర ప్రాచీన... లు పెక్కింటికను శోధింపవలసియుం... మనపండుగలతత్త్వము జెప్పుగ్రంథము... షలో, ఆంగ్లమేకాదు అన్ని భాష... గానరాదు. అట్టికొఱతను శ్రీ ప్రతాపరెడ్డిగారు చాలవఱకు తీర్చినందులకు మనయాంధ్రులు వారికి ఋణపడియున్నారు.మాడవముద్రణమున నింకను వారుకొన్ని విశేషాంశములు చేర్తురని తలచుచున్నాను.

పరమాత్ముడు వారికి దీర్ఘాయురారోగ్యైశ్వర్యములనొసగు గాక.

వినోబభావుగారికి జెయిలు

వినోబభావుగారికి అక్టోబరు ౨౧వతేది ఉదయము నాగపూరు సెంట్రల్ జెయిలుకు మార్చిరి. వారికి శిక్షను మేజస్ట్రీటు వినిపించినతర్వాత, రాజకుమారి అమృతకౌరుగారువారికి జోర్టులో నే పూలమాలవేసిరి. భావుగారు "బి"రకపు రాజకీయఖైదీగా నిర్ణయించబడినారు.

వినోబగారికి అరెస్టు తమకుసమ్మతము కానిదని తెలుపుటకొక సూచనగా మదరాసు నగరపు కార్పొరేషనుసభవారు అక్టోబరు ౨౨వతేది సాయంకాలము జరుపవలసినపని నాపుటకై నిర్ణయించిరి.

పత్రికటన

ఇందువల్ల సర్వజనులకు తెలియజేయుట యేమనగా మహబూబునగరము మఖ్తల్, పర్గి. మరియు నాగర్ కర్నూలు తాలూకాలలో ప్లేగుజాడ్యము వ్యాపించినందున, ప్రభుత్వవైద్య శాఖాధికారుల సూచనల ప్రకారము, ఈసంవత్సరము శ్రీకురుమూర్తి స్వామివారిజాతర స్థానికులతోనే జరుపబడును. కనుక పూజలు వగైరాలకువచ్చు యాత్రికులు జాతరకువచ్చు శ్రమకులోనుకాకూడదు. జాతరలోనికి రానివ్వకుండచేయుటకై ముఖ్యమైన కట్టుదిట్టములు చేయబడినవి.

ఇట్లు
మానిక్యప్రసాదు
తాలూకాదార్
అచ్చంపేట

గోలకొండ గ్రంథాలయము

మానవుని విధి

ప్రకాశకులు, ఆరోగ్యసాధనాశ్రమము సికింద్రాబాదు-దక్కను, పుటలు ౧౬ వెల ౧ అణా.

ఈ ఆశ్రమము ఎక్కడున్నదో గ్రంథకర్త రెవరో తెలుపలేదు. గ్రంథముపేరు ముఖపత్రముపై చిన్న అక్షరాలతోనుండి "ఆరోగ్యసాధనాశ్రమము" పేరే పెద్దదిగానుండుటచే గ్రంథముపేరు తెలియరాదు. (గ్రంథ "పలనా సంఘము"లో చనిపోయినవారొకరు, వైద్యమురాని "ఉపన్యాసకేసరి" ఒకరు- పంతులుగారొకరు, గుప్తగారొకరు శ్రేష్ఠిగారొకరు ఉన్నారు. ఇది తెలియజేయుట సమంజసము.)

ఈ ఆశ్రమమువారి ఉద్దేశ- బాగున్నవి- వారు లఘుపుస్తకాలరూపంగా వైద్యవిషయాలు ప్రజలలో సులభగ్రాహ్యమగునట్లుగా చేయుచున్నందుకు ప్రశంసనీయము. ఈ లఘుపుస్తకములో మంచి మంచి విషయాలున్నవి- వారిచ్చిన ధ్యానగోష్ఠములలో కొన్ని ప్రాంతాల వైశాల్యం సరిగా ఉన్నదోలేదో చెప్పజాలం- వైద్యంవిషయాలు వ్రాయునప్పుడు సనాతనదృష్టికాని మరియే యితర సాంప్రదాయిక దృష్టికాని ఉండకూడదు- మానవుడు మాంసాహారికాడను సిద్ధాంతమును ఇచ్చట సమర్థించినారు- "వహీమాంససమంకించిదన్యద్దేహబలవర్ధనమ్" అన్న ఆయుర్వేద సిద్ధాంతమేమగును? పాశ్చాత్య వైద్యసిద్ధాంతము కూడా తప్పగును ఇట్టివివాదగ్రస్తమగు విషయాలను కేవలం మాంసాహారం మధ్యకాలంనుండి విడిచిపెట్టుకున్న వారిదృష్టిలోమాత్రమే వ్రాయకూడదు- ఈచర్చలనువదలి యితరచర్చలు చేయవచ్చును- ముందుగ్రంథాలను ముచ్చటగా మాడి కోరుచున్నాము-

సోమయాజిజయంతి

ఖమ్మం మెట్టు)

౧౯౪౦ ఆగష్టు ౨౫,౨౬,౨౭ తేదులలో ఖమ్మంమెట్టు పౌరులు "సుప్రసిద్ధపండితులును బహుభాషాకోవిదులును, వైశ్యకులోద్ధారకులును, త్యాగమూర్తియును సంఘసంస్కర్తయునగు బి శ్రీ ఆకూరి లక్ష్మీనృసింహ సోమయాజులవారి ౧౫౩ వ జన్మదినోత్సవము జరిపి ...ంచమైన ౧౬ పుటలనివేదికను ప్రచురించినారు. ఈనివేదికనుబట్టి ఈసోమయాజులు వైశ్యకులజాలని స్పష్టమగుచున్నది- వైశ్యులలో శుభాశుభకర్మలందు కోదరు స్వార్థపరులు"సరిగా వైదికరీతిగా కార్యాలు జరిపించరనిన్నీ ఆట్టిఉత్తమ విధానాన్ని యీ సోమయాజులుగారిచేయించుచు కులానికి గొప్పఆత్మగౌరవము కలిగించినారని యీనివేదికలో తెలిపినారు

హిందూ దేశ చరిత్ర

౩వ తరగతిపాఠము

గ్రంథకర్త: వేలూరు సత్యనారాయణగారు, బి. ఏ. బి. ఎల్. వెల ౫ అణాలు. పుటలు ౬౬. దొరుకుస్థలం. గ్రంథకర్త:భీమవరం, పశ్చిమ గోదావరిజిల్లా.

ఇది బళ్ళలో చిన్నపిల్లలకుఉపయోగపడునట్లుగా సులభశైలితో మూడవతరగతిపిల్లలవయస్సు బుద్ధికి అవసరమెంతనో అంతవరకు ఉపకరించునట్లుగా వ్రాయబడినది, పుటలు ౬౬- ఇందలి విషయాలు రామాయణ, భారతకథలు, హరిశ్చంద్ర శిబులకథలు, బుద్ధఅశోక, సంయుక్త, పద్మిని, బాబరు నూర్జహానుచరిత్రలు, ఇవికాక స్థానికచరిత్రలు అనుపేరుతో ఆంధ్రులకు కావలసిన చరిత్రజ్ఞానమునిచ్చియున్నారు. ఈ భాగము చాలాబాగుగాయున్నది. ఇది యేయితర బాలచరిత్రలలోను లేకుండుటచేత, అపూర్వమనుపించుకొన్నది. శాలివాహనుడు, ధరణికోట, వేంగి, బెజవాడ. యాదవవర్మ చరిత్రలు, బాగుగానేయున్నవి. సారంగధరమాత్రము చేర్పకుంటేబాగుండెడిది. అది చారిత్రికంకాదు ఈగ్రంథంచాలాబాగావున్నది. సర్కారీ బళ్ళలో బోధించదగినది. మద్రాసువిద్యాశాఖ పుస్తకశాఖవారుకూడా ఒప్పుకొన్న గ్రంథమే.

హిందూ దేశ చరిత్ర

౪వ తరగతిది

గ్రంథకర్త: వేలూరి సత్యనారాయణరావుగారే, వెల ౫ అణాలు. పుటలు ౭౦.

ఇందు ఆలెగ్జాండరు, అశోక, గుప్తరాజులు, హర్షుడు, పల్లవులు, రాజపుత్రులు, తురకలదండయాత్ర, కృష్ణదేవరాయలు, అక్బరు, షాజహాను, క్లైవు, విక్టోరియా చరిత్రలు కలవు. కేవలాంధ్రులకుసంబంధించిన ఖడ్గతిక్కన, బొబ్బిలియుద్ధంకూడాకలవు. అయితేయిందుకూడా యుగంధరునిచరిత్రచేర్పకుంటే బాగుంటుంది. గ్రంథకర్తగారే దీనికిచరిత్రాధారములులేవు అనివ్రాసినారు. అట్టివానితోఅవసరంలేదు ఆతనికి బదులు తిమ్మరుసు, మంత్రిభాస్కరుడు, విద్యారణ్యులు, మాదన్న ఎందరోకలరు. వారినిచేర్పకూడదా? మరొకముద్రణలో ఈసవరణ చేయగలరు.

చేతావని

పుటలు ౧౨౮ వెల ౧-౧-౦ దొరకుస్థలము శ్రీ రామమూర్తుల నూను పున్నయ, పత్తిపాడు పోస్టు-గుంటూరుజిల్లా.

ఈ గ్రంథము హిందీగ్రంథమునకు తెలుగు అనువాదము హిందీ గ్రంథకర్త "పరమహంస శ్రీ ౧౦౮ స్వామీ పండిత రాజనారాయణజీ సేన్ శాస్త్రి, జ్యోతిషభూషణ, భక్తియోగాచార్య గుర్గాంవ్ పంజాబు"గారు.

ఇదియొక అద్భుతసందేశము నొసంగుగ్రంథము, కలియుగముసమాప్తిచెందు చున్నదనియు, కృతయుగారంభమగుచున్నదనియు సిద్ధాంతీకరించుటయే ఈగ్రంథమునందలి చర్చ, ౧౯౨౪వ సంవత్సరములో శ్రీభగవానుడు వీరికి సాక్షాత్కరించి ఏతత్సందేశమును ప్రకటితము చేయవలసినదిగా నాజ్ఞాపించినారట. వేదములు, పురాణములు, శాస్త్రములు, జ్యోతిషగ్రంథములు ఆన్వేషించి,యోగాభ్యాసము ఫలములను క్రోడీకరించి యీగ్రంథము నిర్మింపబడినది.

"ఒక మానుషవర్షము దేవతలకొకదినమగుచున్నది" అనుపూర్వవాదమును వీరు ఖండించుచున్నారు. మనుస్మృతిలో ౧౨౦౦౦ లు కలియుగప్రమాణమని చెప్పినదానికి, అసంఖ్యను దివ్యవర్షములుగాభావించి, ౩౬౦ చే గుణించి ౪౩౨౦౦౦ సంవత్సరములు కలియుగప్రమాణముగా భ్రమపడి నిర్ణయించినారట. ఇట్లని మేధాతిథి నిర్వచింపగా, కుల్లూకభట్టు ఇవరకే దీనినిఖండించియున్నాడట, అయితేఇప్పటికి కలియుగప్రమాణము ౫౦౦౦ లు దాటినదిగదా. ౧౨౦౦౦ లుయని వచో సమన్వయమెట్లో. ఆశంక స్వాభావికముగాకలుగును దానినిగూర్చి కొంతచర్చచేసి కలియుగప్రమాణము సంధిసంధ్యాంశలుకలిసి ౪౨౦౦ అని నిరూపించుటకు ప్రయత్నించినారు కాని అదియంత తర్కబద్ధముగా మాకుకనబడలేదు. సూర్యసిద్ధాంతమునుబట్టి "దివ్య"అనుపదము దేవతలకు వర్తించదనియు, యుగములయొక్క ప్రమాణము లక్షసంఖ్యకాదనియు వీరు తెలుపుచున్నారు.

కలియుగము ఎప్పుడు ప్రారంభమయ్యెను? ఎప్పుడుసమాప్తమగును? అనువిషయములను చర్చించి. భాగవతమునుసరించి క్రీ.శ. ౧౯౪౨ ఆగష్టు ౧౧వతారీఖున (శ్రావణబహుళ అమావాస్య) కలియుగము సమాప్తమగునని నిర్ధారించినారు. ఆనాడు చంద్రుడు, సూర్యుడు బృహస్పతి పుష్యమీ నక్షత్రమందు ఏకరాశిలో సమానముగా (ఒకే పర్యాయము) చేరుదురట అదియేగుర్తు-

కలియుగమందు ఏమేమిజరుగును? అనిచర్చించును. భాగవతములో ౧౦మందిగురుండరాజులు రాజ్యముచేయుదురనియున్న దానినిబట్టి ఈగురుండరాజులు ఇంగ్లీషువారేయని గ్రంథకర్త చెప్పుచున్నాడు: ఇదిఎట్లో? ప్రథముజార్జి మొదలుకొని ఆరవజార్జిచక్రవర్తివరకు పదిమందిని ఆంగ్లేయచరిత్రానుసారముగా ఈగురుండ రాజుగా పేర్కొన్నారు. సరే. తరువాతి విషయమేమి?

కలికిఅవతారుని జననము వైశాఖశుద్ధ ద్వాదశినాడని సంస్కృతకల్కి పురాణమందును, చైత్రశుద్ధద్వాదశినాడని ఆంగ్లకల్కి పురాణమునందును ఉండగా వీరు రక్తాక్షినామసంవత్సర వైశాఖశుక్లవిదియసోమవారము౫-౫-౧౯౨౪ అని తెలిపినారు- ఈమార్పునకు కారణము వారు మూడుపర్యాయములు యోగాభ్యాసముచే విమర్శించి నిర్ణయించినారట. అనగా ఇప్పుడు కలికి వయస్సు ౧౭వసంవత్సరమునట.

కలికి విష్ణుయశుడను బ్రాహ్మణునకు శంభలగ్రామమునందు పుట్టెనుగదా? ఆగ్రామమెచ్చటనున్నది? కొందరుముడివినట్లు మురాదాబాదు జిల్లాలోనిదికాదు- వీరి యభిప్రాయముప్రకారము చీనాలో గోబిఎడారి ప్రాంతములో నున్నది ఆచటికెవ్వరు వెళ్లజాలరు- క్రీ.శ. ౧౯౪౨లో కలికి భగవానుడు బయలుపడును.

ఇంకను ఈపుస్తకమునందు అనేక విషయములు కలవు అరబ్బీ, ఫారసీ గ్రంథములనుండి ప్రమాణములు చూపబడినవి శ్రద్ధాపూర్వకముగా చదువదగిన గ్రంథము.

సత్యయుగము సమీపించుచున్నదని యువివ్వ ఘోషించుచున్నారు పరమహంస స్వామిజీవారు పూర్వయుగములలో మన్వంతరములలేదా? అవి అంతలు బలహీనులను మర్దించిన దృష్టాంతములులేవా? యుద్ధములు లేకుండెనా? ఏయుగమునందైన బాధింపబడక లేకుండెనా? పురాణ గాథలను బట్టిచూచినచో కొన్నికొన్ని విషయములలో ఈకాలమే మేలనిపించును. అయినను ఇప్పుడున్న మనపు తాంతరములు నశించి, వర్ణబంధములు విచ్ఛిన్నమై, మాపరము గౌరవకరముకల సనాతన ధర్మపరాయణ పదావలంబులన, తావులేక "సామ్యమతము" స్థాపితమై, లోకమునకు శాంతి సౌఖ్యముల నాపాదింపగలదని, అట్టి సత్యయుగమును మేమాహ్వానించుచున్నాము-

తిలోత్తమ

కవి: చిలకమర్తి లక్ష్మీనరసింహముగారు పుటలు ౧౦౪ వెల ౦-౧౨-౦లు పబ్లిషర్సు మోడరన్ పబ్లిషింగుహౌసు, రాజమండ్రి.

ఇది యైదంకముల గద్యపద్యాత్మక నాటకము నాటకకర్తలుగను, నవలాకారులుగను, కవితిలకులుగను, మహోదారులుగను ప్రసిద్ధిచెందిన శ్రీ చిలకమర్తి లక్ష్మీనరసింహముగారు జగమెరిగిన బ్రాహ్మణులుగదా! ఇకవారి కల్పనాచాతుర్యమునుగూర్చియు, కవితాప్రాగల్భ్యమునుగూర్చియు వివరించుట యనవసరము. పూర్వనాటకములవలెనే యీ నాటకముగూడ నవ్యవిలాసమాత్రో శోభాయమున్నది. వృద్ధత్వము, అంధత్వము శ్రీవారికిప్రబలనిరోధకములగా నున్నప్పటికిని వారికావ్యనాపటిమకు ఎంతమాత్రము లోపము కలుగలేదని ఈనాటకము చక్కగ ప్రదర్శించుచున్నది శృంగారహాస్య రసములు ఇందు చక్కగ పోషింపబడినవి.

మహాభారతమందలి సుందోపసుందులకథయే యీనాటకమందలి యితివృత్తము మొదటియంకమునందు ఇంద్రాదులు సభచేసి సుందోపసుందుల నోడించుటెట్లాయని యాలోచించి తిలోత్తమనుపంపుదురు. రెండవ యంకమునందు సుందోపసుందులు సభచేసి దండయాత్రముచ్చటలు చేయుచుండగా తిలోత్తమవారియెదుట ప్రత్యక్షమై తాను వరాన్వేషణలోనున్నట్లు తెలుపును. వేర్వేరుదేవతలు తనకుభర్తలుగా నుండుటకుతగరు అనిచేయువాదము మిగులవినోదముగానుండును. మూడవయంకమునందుసుందోపసుందులు తిలోత్తమను వలచుకొని వేర్వేరుగా విరహతాపము ననుభవించుచుందురు. వేర్వేరుగా వారువచ్చి యామెను ప్రేమభిక్షయడుగుదురు. వారికి ఆశగల్పించి తిలోత్తమ వారినాళ్లనునసరించుట తెలుపబడును. నాల్గవయంకమునందు తిలోత్తమయొక్క విరహతాపవనము-మంజుఘోషవచించినట్లుసుందోపసుందులిద్దరు ఆమెయింటికొక్కరైనారు- ఐదవయంకమునందు సుందోపసుందులిద్దరు తిలోత్తమకొరకు స్వార్థము నవేక్షించి పంప్రతించి చివరకు యుద్ధముచేసిమరణింతురు. ఆయువనములగడువులో కార్యమును సాధించితిలోత్తమ ఇంద్రునకొసంగెను.

శ్రీకవిగారి కవితాశైలినిగూర్చి యిందులోని యొకపద్యము:-

హిందూ దేశ చరిత్ర

౫వ తరగతి

కర్త: వేలూరు సత్యనారాయణగారు, బి.ఏ., బి.ఎల్. పుటలు ౧౧౦. వెల ౬ అణాలు- దొరకుస్థలం:గ్రంథకర్తభీమవరంపశ్చిమగోదావరిజిల్లా.

ఇందు ౩ వ, ౪ వ, తరగతులవాటిలోకన్న మరికొన్ని ఎక్కువ విషయములుకలవు- పైవాటిలో లేనట్టి పాండ్యచోళులు, గజనీ, ఘోరీ, ఆచార్యత్రయం, విజయనగరసామ్రాజ్యం శివాజీ, హైదర్, టిప్పూ, వెల్లస్లీ, మున్నగువారి చరిత్రలుకలవు. ఈమూడుగ్రంథాలలో చిత్రపటములు విరివిగాకలవు- ఆశోకుని పటాలు క్రొత్తగాగ్రంథకర్తగారు సృష్టించినారు- అమరావతి అజంతా చిత్రాలుఎక్కువగా చేర్చినారు- ఆంగ్లేయులపటాలు మరికొన్ని చేర్చవచ్చును అలియరామరాజు, రఘునాథరాయలు, విశ్వనాథనాయుడు, తిరుమలనాయుడు, పులికేశి, ఇట్టివారిపటాలుగూడా లభ్యమగుచున్నవి; ముందుముద్రణలలో ఇట్టివాటికిని అవకాశమిత్తురుగాక! ఇట్లనుటచే తప్పుపట్టుటకాదు. ఉన్నంతలో అత్యంతప్రశంసనీయంగానున్నవి. మాకు తోచిన ఒకటి ఆరసూచనకూడా చేసితిమి. అంతే.

ఖమ్మంమెట్టు వర్తకసంఘ నివేదిక

ఇది ప్రథమసంవత్సరనివేదిక ౧౨౫౦ రూపాయలకుపైగా యీసంఘానికి వచ్చినవి. వరుసగా చేయుచుండవలసినపని వీరొనర్చుచేయుచు రీతిగాచేయుచుండు ఈనివేదికచూడగా ఖమ్మంవర్తకులు ఒక పలివేంద్రముపైన మాత్రమే వారం చిల్లరపాయలు ఖర్చుపెట్టినారు. విజ్ఞానవికాసానికి ఉచితంగా కొట్టడియిచ్చినారు. ఇదిచాలదు. దేశహితకార్యాలకు ఇంతవరకుల ద్రవ్యం ఖర్చుపెట్టినను కొదువలేదు-ముందునివేదికలో అట్టివివరాలను మూగనోచుచున్నారు- ఇది మొదటిసంవత్సరమేకావున తప్పుపట్టుటకులేదు-

"అనువమునకన్న ప్రబలమద్యంబుకన్న
కల్లుకన్న వైశేయంబుకన్నగూడ
నధికమదముగల్గించు మోహంబునరున
కాత్మహానికి కారణముగన ఎందుకు?"

సంవత్సరము చందా
౬- హాలీ రూపాయలు
ఆరుమాసాలకు
3 రూపాయలు
బ్రిటిషిండియాలో
సంవచందా
౫-౮-౦ కల్దారు.
పాతపత్రికలకు
వెల ప్రత్యేకము.

గోలకొండ పత్రిక

Golkonda Patrika

PUBLISHED ON EVERY MONDAY AND THURSDAY

The only
Popular Paper
That reaches
The masses
In the Dominions
Best Medium
for
Advertisement

Volume 15 **Hyderabad-Dn.** **Monday 28 October 1940** **Number 49**

ఆంధ్ర యువతీమండలి

ఐదవ వార్షికోత్సవము

శ్రీమతి కే. రామసుబ్బమ్మగారి అధ్యక్షత

హైదరాబాదు(దక్కన్) అజూరు ౨౮

హైదరాబాదునగరములో నారాయణగూడా రెడ్డిహాస్టల్ భవనములో కడప జిల్లాబోర్డు ప్రెసిడెంటుగారైన శ్రీమతి కే. రామసుబ్బమ్మ గారి అధ్యక్షతలో ఆంధ్రయువతీమండలి వార్షికోత్సవముజరిగెను. హాలంతయు స్త్రీపురుషులతో నిండియుండెను. లేడీ టాస్కరుగారును, లేడీ వెంకట సుబ్బారావుగారును, మాడపాటి హనుమంతరావుగారును, బూర్గులరామకృష్ణారావుగారును, రా॥ బ॥ వెంకటరామారెడ్డిగారును, న॥ రహమతుయార్ జంగుబహద్దరుగారును, మేజర్ యం-జి. నాయుడుగారును, మిస్ పద్మజా, సరోజినీనాయుడుగార్లును, కోటిరెడ్డి ఎం, ఎల్. సి. గారు (కడప) తదితర మహాశయులు చాలామందివిచ్చేసియుండిరి. సుమారు ౩౦౦ స్త్రీలును ౩౦౦ పురుషులును వచ్చియుండిరి. సభ ప్రార్థనతో ప్రారంభమయ్యెను- తర్వాత శ్రీమతి ఓబల్ రెడ్డిసతిగారు తమస్వాగతోపన్యాసము చదివిరి. అందలి ముఖ్యాంశములివి:—

స్వాగతోపన్యాసము

ఈ యువతీమండలిస్థాపించినకాలం శుభకాలం అనితలుస్తాను. ఎందుకంటే యీ మండలి దినదినాభివృద్ధిలోఉన్నది. దీనిపై ధనికులకు, సాధారణులకు, చిన్నవారికి, విద్యావంతులకు, నాయకులకు, అందరికిన్ని సమానమైన ఆదరమున్నది.

ఈరాష్ట్రములో స్త్రీలఅభివృద్ధికి అవసరమైన సేవచేయదలచినవారికి అపారమైన కృషిలభించగలదు. గతజనాభా లెక్కలనుబట్టిచూస్తే స్త్రీలు సగటుపై నూటికి ఒక్కరు ప్రకారమే విద్యనభ్యసించినారని విశదమగును

ఇంగ్లాండు, అమెరికావంటిదేశాలలో స్త్రీలలో విద్యరానివారు నూటికొకరో యిద్దరో ఉన్నారు.

మధ్యకాలములో భారతీయస్త్రీలను వంటయింటికి మాత్రమే పనికివచ్చువారినిగాను, ఇంటిదాసీలనుగాను చేసివేసినారు. ధనికవర్గంవారు స్త్రీలను పర్దాలలో పెట్టిముఖ్మల్ పెట్టెలలోనూ పెట్టినముత్యాలవలె భద్రంచేసేఅలవాటుచేర్చుకొన్నారు. ప్రాచీనకాలంలో భారతీయస్త్రీలకు గొప్పగౌరవముండేది. వారికి విద్య పురుషులతోపాటు చెప్పించుచుండిరి. నిత్యకర్మలలో, ధర్మకార్యాలలో, యజ్ఞయాగాదులలో, వారికిపురుషులతో సమానంగా స్థానము, గౌరవమిచ్చిరి. అంతేకాదు. స్త్రీలు యుద్ధాలు చేసిరి, సైన్యాలు నడిపిరి. ఇన్నాళ్ళుఏండ్లక్రిందటివరకు మనదేశంలో రాజపుత్రస్థానములోను మహారాష్ట్రములోను, తదితర ప్రాంతాలలోను స్త్రీలు మహాశౌర్యమును చూపించుచూవచ్చిరి.

స్త్రీజనాన్ని మూలకుద్దరించేకాలంవచ్చింది. విద్యలేనందున స్త్రీలలోచాలామూర్ఖమైన ఆచారాలుచేరిపోయినవి. శిశుపోషణమనవారికి తెలియదు. పిల్లలకరోగంవస్తే వైద్యుని పిలిపించుటకు మారుగా గ్రామదేవతలకు మొక్కులు చెల్లిస్తూను, మంత్రగాళ్లనుపిలిచి దృష్టిదోషం తీయిస్తూను, భూతాలనుపారద్రోలుచుండును. ఇట్లు పిచ్చిపనులెన్నైనాచేయుచు తమ శిశువులను చేతులారచంపుకొన్నారు. ఆందుచేతప్రపంచములో అన్నిదేశాలపైకి మనదేశంలోనే పసిపిల్లలచావులు హెచ్చుగానున్నవి

హిందూసమాజంలో మధ్యకాలంలో ఎన్నెన్నో దురాచారాలు అనాచారాలు ప్రబలినవి. బాల్యవివాహాలట్టివే- బ్రిటిషిండియాలో బాల్యవివాహాలనిషేధశాసనము అయింది. బరోడా, యిండూరు, మైసూరువంటి గొప్పగొప్ప సంస్థానాలలోకూడా ఏనాడో యీశాసనంఅయింది. మనరాష్ట్రంలో కూడా ఈశాసనంఇంతలో అయినట్లయితే అది స్త్రీజనాభివృద్ధికి అపారంగా తోడ్పడినది అవుతుంది.

నవప్రభుత్వంవారు స్త్రీల ఆర్థిక స్థితి బాగుపడేటానికి ఒకశాసనం తేనున్నారని విశేషదనుఅంమమంచిదుండా చెడ్డదుండా అనే విమర్శకూడాం చేయకుండా కొందరుసనాతనులు అల్లరి పెట్టే దానికి మొదలుపెట్టినారు స్త్రీల సమస్యలలో పూర్వాచారాలలో మునిగినపురుషులకు సర్వకాలాలలో జోక్యముకలిగించుకొనే అధికారం ఉంటే స్త్రీలకు ఇంకముక్తియే లేదన్నమాట.

ఈనాటిమహాసభకు అధ్యక్షురాలినిగా శ్రీమతి కే. రామసుబ్బమ్మగారిని ఏర్పాటుచేసినది మీకందరికిన్ని తెలిసినదే. వారు కడపజిల్లావారు. శ్రీరామసుబ్బమ్మగారు గొప్పసంపన్నకుటుంబములో జన్మించినట్టివారు. గొప్పవారును, ధనికులును, వ్యాకీలరులును, దేశనాయకులును మద్రాసుశాసనసభాసభ్యులును, గొప్పవ్యక్తియు అయిన శ్రీకోటిరెడ్డిగారికి వీరుధర్మపత్నిగావుయున్నారు. శ్రీమతిగారు మంచివిద్యావతులు. అనేక సంవత్సరాలనుండి దేశసేవచేయుచు వచ్చినట్టివారు-వీరుకడపజిల్లా డిస్ట్రిక్టుబోర్డుయొక్క అధ్యక్షురాలు- పైగా విద్యాసంబంధపు కమిటీలో సభ్యులు- గ్రామాభివృద్ధి సమస్యలలో చాలాపనిచేయుచున్నారు-

శ్రీమతి కే-రామసుబ్బమ్మగారు అధ్యక్షపదవిభరించి మనకార్యక్రమాన్ని విజయవంతముగా నడిపి మనలనందరిని అనుగ్రహింతురని ప్రార్థించుచు మరొకమారు మీఅందరికిన్ని స్వాగతమును అర్పించుకొనుచున్నాను.

అటుతర్వాత శ్రీమతి కే- రామసుబ్బమ్మగారు అధ్యక్షపీఠమలంకరించి తమ అధ్యక్షోపన్యాసమును చదివిరి. అందు ముఖ్యభాగములివి.

అధ్యక్షోపన్యాసము

నన్ను ఈమహాసభాధ్యక్షతకు ఎన్నుకొనుటపైనాను ఆంధ్రయువతీమండలివారికి నా కృతజ్ఞతను ... మ ఆంధ్రదేశముపట్లగల సౌహార్ద్రానురాగమున కు సంఘైక్యభావనమునకు నిదర్శనము ... ము. నైజాంమండల సభలలో ... వారికేప్రత్యుపకారము ...

ఇప్పుడిప్పుడు కొందరుకనుషిలు స్త్రీలకున్నత్తి ... వారికేవిద్యావిహీనముగానే యీ ... భారతనారీలోకమున గొప్పపరివర్తనముకలిగినది ప్రాచీనభారత నారీమణులు ... విజ్ఞానములు ... కొననే యీఆధునికము ... స్త్రీలకుప్రత్యేకముగా ... స్త్రీలకు అగ్రస్థానమునిచ్చుచు అన్నిసంస్థలలోను మహోన్నతముకల్పించినది ... ఈ సర్వసత్యమును చాటుచున్నది, ... స్థానికస్వపరిపాలన నిర్వహణ దక్షతయుండు ... సిద్ధమైయుండు ... యేల సాధ్యముకాదని ... యుతేదని స్పష్టపరిచిరి

స్త్రీలకు పురుషులకంటె విద్య అత్యవసరమనుట అతిశయోక్తి కాదు. ఏకుటుంబిని విద్యావిహీనయోయేదేశపు స్త్రీసంతతివిజ్ఞానరహితమో యేదేశనారీమణి ఆస్వాతంత్రయో ఆకుటుంబము ఆదేశము ఆజాతికీర్తి ప్రతిష్ఠగౌరవ ఐశ్వర్య సౌభాగ్యసంతతులకు దూరమగును నేటివిద్యావిధానము హైందవనారీమణికి అనుగుణ్యముగా లేదు- స్త్రీవ్యక్తిత్వమును సంపూర్ణముగా నశింపచేసియిటుగృహనిర్వహణమునకుగాని అటుసతీత్వ మాతృత్వధర్మములకుగాని దేశసేవాతత్పరతకుగాని అక్కరకురాని కేవల పంపూలంకారప్రాయమైయున్నది. స్త్రీజాతి సమగ్రముగా వికసింపవలెనన్న యిప్పటివిద్యాప్రణాళిక పూర్తిగ పరివర్తనమొందవలెను అట్టివిద్య శిశురక్షణ చిత్రలేఖన సంగీతసాహిత్య ఆరోగ్యపాక, కళానైపుణ్యకలను పెంపొందింపవలయును బాలబాలికల సౌజవసౌహార్ద్రభావములను వృద్ధినొందించవలెను యి తటి భాధ్యతను నిర్వహించవలసిన స్త్రీలకైనను నిర్బంధ విద్యావిధానమును ప్రవేశపెట్టవలెనని ప్రభుత్వమును ఒత్తిడిచేయవలయును. బ్రిటిషుయిండియాకంటె హైదరాబాదు సంస్థానమునందు స్త్రీవిద్య వెనుకబడివున్నదని చెప్పవలసివచ్చినందులకు విచారముగావున్నది స్వదేశి సంస్థానములయిన మైసూరు బరోడ తిరువాన్కూరు మున్నగురాజ్యములందు స్త్రీవిద్య బ్రిటిషుయిండియాకంటెనువిపులవ్యాప్తి చెందినది. స్త్రీలవిజ్ఞానాభివృద్ధికొరకై ఆదేశములందు స్త్రీలకు ప్రత్యేకకళాశాలలు నిర్మించి సర్వతోముఖాభివృద్ధికై పాటుపడుచుండుట ప్రశంసింపదగ్గవిషయము. అస్వదేశ సంస్థానములకంటెను బ్రిటిషుయిండియాకన్నను స్త్రీవిద్యావిషయమున నైజాముప్రభుత్వము ప్రత్యేకశ్రద్ధవహించి స్త్రీలపురోభివృద్ధికై తగువసతులెన్నియో యేర్పరచి కళాశాలలనునెలకొల్పి ముందంజవేయునట్లు ఈఆంధ్రయువతీమండలికడుశ్రద్ధవహించి నైజాముప్రభుత్వమును వొత్తిడిచేయవలయునని కోరుచున్నాను,

విద్యవిలువను గ్రహించినపుడు విద్యావిహీనలయిన యువతులవిద్యావసరమును ఆలోచించవలసియున్నది వయోజనవిద్యరాజకీయ, ఆర్థిక, సాంఘిక దేశసేవాభివృద్ధులకు యెంతయో తోడ్పడగలదు, కొన్నిప్రజాసంస్థలు సంఘములు పురుషులవయోజన విద్యాభివృద్ధికే ప్రాముఖ్యతేయిచ్చుచున్నవి. స్త్రీ వయోజన విద్యాభివృద్ధికనువగు అవకాశము కల్గింపకుండుట మిక్కిలిశోచనీయము పురుషులకన్నను స్త్రీలకు వయోజనవిద్య ఎక్కువముఖ్యము.

భారతరమణీమణిగృహనిర్వహణ లలితకళావిషయ పాండిత్యములందే ప్రౌఢపుచ్చుక అవసరమైనవుడు రాజ్యాంగపరిపాలనా దక్షతయందు సమర్థురాలయియుండవలయును నేటిప్రపంచపరిణామము అహింసాసిద్ధాంత బద్ధమైన భారతనారీమణిని కాంతియుతగా భవిష్యత్తు ఆకాంక్షించునేమో, యీనాడుండవలెను సంసిద్ధతవహించియుండవలయును.

పరమేశ్వరసృష్టియందు స్త్రీపురుషులిరువురు సమానులయ్యును పురుషుల నిరంకుశ స్వార్థాశయములలో స్త్రీలు క్రుంగిపోవుచున్నారు, పురుషులు తామధికులమను సంకుచితదృష్టిలో స్త్రీలను చులకనగా చూచుటయు, ఆర్థిక స్వాతంత్ర్యమొక్కలించుక యివ్వకపోవుటవలనన్ను వుభయులమధ్య కొంతసంఘర్షణకు అవ్వన మేర్పడియున్నది.

హిందూసంఘమునకు చీడపురుగువంటి బాల్యవివాహమును పూర్తిగనిషేధింపవలయును. దానివలనకలుగుఅనర్థములు మిక్కుటములు. సంఘమునకు రక్తగ్రంథులమునకుదిక్కుపడి తలిదండ్రుల స్వార్థవహ్నిలో మక్కుపచ్చలారని ముద్దరాండ్రు ఆహుతియగుచున్నారు. కోరుకనిపసిమానవులను స్మశానవాటికకు సంసిద్ధులయిన ముసలికొరనులకర్పించి ఆటకట్టడం ప్రయత్నించడు పలేమాటు జరుగుచుండును. దేశసౌభాగ్యమునకు యిట్టిఅనర్థదాయకపెమాభారించుక యోచింపుడు.

హిందూసంఘమున బహుభార్యాత్వ స్త్రీలవివలన-న్యాయపద్ధతముగావిలంబితాచారములు సంఘమునుండి ఎప్పుడో పారద్రోలి ఉండవలసినది మనదేశమందు ఈపద్ధతియుండుటలవలనను కరము- ఈదురాచారములవల కుటుంబకలహములు చెల

మొదటిపేజీ చూడుడు

Printed and Published by, G. Ramakrishna Reddy at the Golkonda Power Press Hyderabad Dn, Editor S Prathapa Reddy B. A B.L.